## గౌరవనీయులైన శ్రీ జస్టిస్ రాజా ఇలాంగో

## క్రిమినల్ అప్పీలు నెం.707/2016

## తీర్పు:

**1.** ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి, చిత్తూరు, ఎస్.సి.నెం.1/2004 లో 29-08-2007 జారీ చేసిన తీర్పును వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

**2.** 2. ప్రాసిక్యూషన్ కేసు ఈ క్రింది విధముగా ఉంది:-

A1 బాధితుని కుటుంబానికి దగ్గరి బంధువు.బాధితుడు పూతల పట్టు గ్రామస్తుడై, ఉండగా, ఎ-1 నర్త కాల్వ @ పాతకాల్వ గ్రామస్తుడు. 2003 సంవత్సరంలో, బాధితుడు పి.డబ్ల్యు-4 , పి.సి.ఆర్. కాలేజీలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువు చుండెను.తేదీ.14.7. 2003 న ఉదయం 8.30 గంటలకు ఆమె తన ఇంటిని వదిలి కళాశాలకు వెళ్ళింది.అక్కడ ఆమె కాలేజీ నుండి బయటకు వస్తుండగా, ఎ-1 ఆమెను కలిసెను మరియు తన మోటారు సైకిల్ మీద ఆమెను ఇంటి వద్ద దించుతానని చెప్పెను.ఆ తరువాత, ఆమె తాతమ్మ ఆరోగ్యం క్లిష్టంగా ఉన్నదనియు మరియు ఆమె తల్లిదండ్రులు అక్కడికి వెళ్లినట్లు, ఆమెకు ఎ-1 తెలియపర్చేను.అటువంటి తప్పుడు సమాచారంపై, ఏ1 తన బైక్ లో ఆమెను తన వెంట వచ్చుటకు ప్రేరేపించెను. తన మోటారు సైకిల్ ను అక్కడ నిలిపి, మరియు అక్కడి నుండి వేరొక నిందితుని సాయంతో ఎ-1ను టాటా సుమోలో,పందికుప్పం, తిరుపతి, బెంగూళూరు నెల్లూరు,తిరుత్తణి, వంటి వేరు వేరు ప్రాంతములకు తీసుకుపోయెను. చిట్టి చివరికి, నిందితుని చెర నుండి ఆమె తప్పించుకొని పోలీసుల వద్దకు వెళ్లేను.ఆవిధంగా, ఎ-2 నుండి ఎ-5 ల సాయంతో, A1 భాదితురాలిని కిడ్నాప్ చేసి ఆమెను వివాహం చేసుకోవడానికి బలవంతం పెట్టిరని, ఆ క్రమములో బాధితురాలిని వివిధ ప్రాంతాలకు తీసుకొనిపోయి నిర్బంధించేను.బాధితురాలి, తండ్రి పి.డబ్ల్యు-1 యొక్క ఫిర్యాదుపై, కేసు రిజిస్ట్రరు చేయబడినది మరియు దర్యాప్తు చేయబడింది.దర్యాప్తు పూర్తియైన తరువాత, ఆరోపణల పత్రము దాఖలు చేయబడినది.

**3.** 3. వివేకవంతుడైన V అదనపు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కేసును తీసుకొని, మరియు దానిని సెషన్సు కోర్టు, చిత్తూరుకు తదుపరి చర్యకు పంపబడినది.సెషన్సు కోర్టు దానిని ఎస్.సి.నెం.1/2004గా చేయబడి మరియు దానిని పరిష్కారము కొరకు వివేకవంతుడైన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి, చిత్తూరుకు పంపబడినది.

**4.** 4. ఐ.పి.సి. సెక్షన్ 366-ఎ క్రింద నేరము నిందితునిపై విచారణ కోర్టు దోషారోపణను కూర్చి చదివి వినిపించి, మరియు వారికి వివరించిన దానిపై, వారు తప్పు చేయలేదని మరియు విచారణను కోరుకొనెను.

**5.** 5. విచారణ సందర్భములో, పి.డబ్ల్యు.1 నుండి 10 పరిశీలించబడినారు మరియు ప్రాసిక్యూషన్ తరపున ఎక్స్.P1 నుండి P 17లుగా గుర్తించబడినాయి. నిందితుల తరపు నుండి ఎటువంటి మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాధారములు సేకరించబడలేదు.

**6.** 6. మౌఖిక మరియు సాక్ష్యా పత్రములను పరిశీలించిన పిమ్మట, విచారణ కోర్టు, సెక్షన్ 366-ఎ ఐ.పి.సి.కింద నేరముపై ఎ-1ను నేరస్తునిగా పేర్కొనుచూ నాలుగు సంవత్సరములు కఠిన కారాగార శిక్షను మరియు రూ.5,000/- జరిమానాను చెల్లించవలెను, లేనిచో మూడు నెలలు సాధారణ కారాగార శిక్షను విధించెను. ఇతర నిందితులను నేరము నుండి నిర్ధోషులుగా నిర్ణయించెను.ఇతర నిందితుల నిర్దోషిత్వం పట్ల వ్యాకుల పడిన రాష్ట్ర ప్రభుత్వము ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

**7.** 7. కేసును విచారణకు తీసుకున్నప్పుడు, ప్రతివాదుల ప్రాజ్ఞ న్యాయవాది, ప్రస్తుత కేసులో విచారణ కోర్టు దోషిగా పేర్కొన్న ఎ-1ను, మొదటి ప్రతివాది-ఎ1 గాను చూపబడెను మరియు తన దోషిత్వ నిర్ణయముపై చిత్తూరు, మొదటి అదనపు సెషన్సు జడ్జి ముందు ఎ-1 అప్పీలు అనగా క్రిమినల్ అప్పీలు నెం.153/2007ను వేసెను మరియు పేర్కొన్న అప్పీలులో ఎ-1 విచారణ కోర్టు నిర్ధోషిగా వెల్లడించెను. కానీ ప్రభుత్వం,

విచారణ కోర్టు మొదటి ప్రతివాదిని నిర్ధోషిగా ప్రకటించినట్లుగా ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

**8.** 8. రికార్డు పరిశీలించబడినవి మరియు వాదనలను విన్నారు.

**9.** 9. ప్రస్తుత అప్పీలులో ఎ-1 యొక్క పేరును మొదటి ప్రతివాదిగా చూపించబడినప్పటికీ, కక్షిదారుల పేరుల జాబితా క్రింద ఎ-1 ఈ కేసులో అవసరం లేని కక్షిదారునిగా చూపించబడినది.అందువలన, ఎ-2 నుండి ఎ-5 ప్రతివాదులు 2 నుండి 5ల యొక్క నిర్ధోషిత్వానికి సంబంధించు వరకే ఈ కోర్టు అప్పీలును చేపట్టినది.

**10.** 10. రికార్డు నుండి చూసిన దానిని బట్టి, మొత్తము సాక్ష్యమును అంచనా వేసిన మీదట, ప్రతివాదులు నెం.2 నుండి 5లకు వ్యతిరేకంగా, సెక్షన్ 366-ఎ క్రింద నేరము స్థాపించ లేకపోయినదని విచారణ కోర్టు ముగింపునకు వచ్చినది. వేరొక వ్యక్తితో కలసి, అక్రమ సంబంధం కొరకు ఆమెను లోబర్చుకోవాలను ఉద్దేశ్యంతో మైనరు బాలికను తీసుకుని పోవుట గురించి ఐ.పి.సి. సెక్షన్ 366-ఎ పేర్కొనును.ప్రస్తుత కేసులో, ప్రాసిక్యూషన్ కేసు ప్రకారం, ఎ-1 బాధితురాలి యొక్క మామ, మరియు ఎ-1 కు మరియు భాదితురాలి మధ్య ప్రేమ వ్యవహారమున్నది.ఆరోపించబడిన కిడ్నాప్ లో ఎ-2 నుండి ఎ-5 లు పాల్గొన్నారని నిరూపించు బలమైన సాక్ష్యము లేదు. అందువలన, ప్రతివాదులు 2 నుండి 5 ఎ-2 నుండి ఎ-5లపై కేసును నిరూపించుటలో ప్రాసిక్యూషన్ విఫలమైనది.

**11.** 11. కేసులోని వాస్తవములు, పరిస్థితులు మరియు, అప్పీలులో ఉన్న తీర్పు పరిగణించుచూ ప్రతివాదులు నెం.2 నుండి 5ల పై నిర్ధోషులుగా రికార్డు చేసిన తీర్పులో కలుగచేసుకొనుటకు ఈ కోర్టు సుముఖంగా లేదు.

**12.** 9. తదనుసారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది. పర్యవసానముగా, వివిధ పిటిషన్లు ఏమైనాపెండింగ్ లో ఉంటే, వాటిని కూడా కొట్టివేయబడును.

------------------
రాజా ఇలాంగో, న్యాయమూర్తి.

తేదీ : 1 ఆగస్టు, 2016